మాక్లూర్ మండలం మాదాపూర్‌లో నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘం సభ్యులు, ఎంపీడీవో జయక్రాంతి

పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది

నగరంలో నివాళులర్పిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

అంబేద్కర్‌కు ఘన నివాళి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఏప్రిల్ 14 : జిల్లావ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల యువత ర్యాలీలు నిర్వహించారు. దేశంలో వెనుకబడిన వర్గాల కోసం ఆయన చేసిన కృషిని వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జడ్పీచైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

సాలూరా మండల కేంద్రంలో బోధన్ ఎంపీపీ బుద్ధె సావిత్రీరాజేశ్వర్..

జిల్లాకేంద్రంలో నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కోటగిరిలో నివాళులర్పిస్తున్న నాయకులు

ఆర్మూర్‌లో బీఆర్ఎస్ నాయకులు..

ధర్పల్లిలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ నల్ల సారిక, నాయకులు

సత్యశోధక్ పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వర్నిలో నివాళులర్పిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది


నగరంలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


టీయూలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

కమ్మర్‌పల్లిలో ఎంపీపీ లోలపు గౌతమీసుమన్

బొప్పాపూర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జడ్పీటీసీ నారోజి గంగారాం

మోస్రాలో నివాళులర్పిస్తున్న అధికారులు, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

బోధన్ మున్సిపల్ పరిధిలోని నర్సాపూర్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు



నవీపేటలో జన వికాస సేవా సంస్థ జిల్లా అధ్యక్షుడు పోశెట్టి ఆధ్వర్యంలో..


మోర్తాడ్‌లో దళితసంఘాల నాయకులు..

పెద్దవాల్గోట్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌లో ..

రెంజల్ మండలం నీలాలో..

ముప్కాల్ మండల కొత్తపల్లిలో ..

చందూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


ధర్మారంలో నివాళులర్పిస్తున్న ఎస్సీ సంఘం సభ్యులు



జిల్లాకేంద్రంలో నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ ప్రతినిధులు

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతున్న రైతులు

రుద్రూర్, ఏప్రిల్ 14 : మండలంలో శనివారం కురిసిన వర్షానికి ఆరబెట్టిన ధాన్యం తడిసి మొలకెత్తాయని.. తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని మండలంలోని రాయకూర్ రైతులు ఆదివారం కోరారు. కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను ఆలస్యం చేయడంతోనే ధాన్యం తడిసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, ఆలస్యం చేయకుండా ధాన్యాన్ని త్వరగా సేకరించాలని కోరారు.

తాగునీటి బోరు ప్రారంభం

వినాయక్‌నగర్, ఏప్రిల్ 14 : నగరంలోని 10వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన తాగునీటి బోరును అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా ఆదివారం ప్రారంభించారు. ధన్‌పాల్ లక్ష్మీబాయి- విఠల్ గుప్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో బోరును వేయించారు.

ఆరు గ్యారెంటీలను అమలుచేస్తాం

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

ఇందల్వాయి, ఏప్రిల్ 14 : ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలుచేస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని బెస్త సంఘంలో కాంగ్రెస్ మండల కార్యకర్తలతో ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, నాయకులు ముప్ప గంగారెడ్డి, సంతోష్‌రెడ్డి, నవీన్‌గౌడ్, దశరథ్, ఆనంద్, చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఐఏసీఈ ఆధ్వర్యంలో గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్

డిచ్‌పల్లి, ఏప్రిల్ 14 : టీయూలోని ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాలలో ఐఏసీఈ సౌజన్యంతో ఆదివారం గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్‌ను నిర్వహించారు. మొదటి షిఫ్ట్‌లో గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్ నిర్వహించగా.. రెండో షిఫ్ట్‌లో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు గ్రాండ్ టెస్ట్ నిర్వహించారు. పరీక్షకు సుమారు 100 మంది అభ్యర్థులు హాజరైనట్లు వర్సిటీ గిరిజన శక్తి అధ్యక్షుడు శ్రీనునాయక్ తెలిపారు. పరీక్ష విజయవంతానికి సహకరించిన లక్ష్మణ్, సాగర్ నాయక్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం, అంబలి కేంద్రం ప్రారంభం

కోటగిరి/ రెంజల్, ఏప్రిల్ 14 : కోటగిరిలో చలివేంద్రం, అంబలి కేంద్రాన్ని వ్యాపారవేత్త పోల విఠల్ గుప్తా ఆదివారం ప్రారంభించారు. పోల రాజమణి - సోమశంకర్ జ్ఞాపకార్థం పోల రాఘవేంద్ర - దీప్తి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో కేంద్రాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పోల అశ్విన్‌గుప్తా, శ్రీనివాస్, గజేందర్, సాయిలు, లక్ష్మణ్ పాల్గొన్నారు. రెంజల్ మండల కల్యాపూర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తమ స్నేహితుడు అరుణ్‌కుమార్ స్మారకార్థం కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు నల్ల నవీన్ కుమార్ తెలిపారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్

మాక్లూర్, ఏప్రిల్ 14: మండలంలోని ఒడ్యాట్‌పల్లికి చెందిన ముగ్గురు బాలలు తిరుపతి, మహేశ్, నరేశ్ స్నానానికి వెళ్లి చెరువులో మునిగి ఈత రాక శనివారం మృతి చెందగా ఆదివారం నిర్వహించిన అంత్యక్రియల్లో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పాల్గొన్నారు. అంతకుముందు నిజామాబాద్ జిల్లా దవాఖానకు వెళ్లి మృతదేహాలను పరిశీలించారు. ఆదివారం సెలవు కావడంతో పోస్టుమార్టం చేయడంలో జాప్యం అయ్యింది. జడ్పీచైర్మన్ వెళ్లి పోలీసులతో పంచనామా, సంబంధిత డాక్టర్‌ను పిలిపించి పోస్టుమార్టం చేయించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట ఎంపీటీసీ ఒడ్డెన్న, కిరణ్, నాయకులు ఉన్నారు.

ఆడియో సీడీ విడుదల

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 14: అమ్మనీదు మనసు పాట ఎంతో మధురంగా ఉందని జగిత్యాల్ జిల్లా మెట్‌పల్లికి చెందిన రాజేశ్ కామత్, ఢీకొండ రవికుమార్ అన్నారు. మండలకేంద్రంలో ఓంకార నాగశక్తి మాత ట్రస్ట్ ఆధ్వర్యంలో 'అమ్మ నీదు మనసు గొప్పది' ఆడియో సీడీని ఆదివారం ఆవిష్కరించారు. ఈ పాటకు మాడబోయి ఆంజనేయులు సంగీతం అందించారని నిర్వాహకులు తెలిపారు. అనంతరం గాయకుడు కర్క రమేశ్, కంపోజర్ దినేశ్ కుమార్ బోడను సన్మానించారు. చాట్ల నారాయణ ఈ గీతాన్ని రచించారు.

నేటి నుంచి మైనారిటీ అభ్యర్థులకు టెట్ శిక్షణ

శక్కర్‌నగర్, ఏప్రిల్ 14: బోధన్‌లో టెట్ పరీక్ష రాసే మైనారిటీ అభ్యర్థులకు సోమవారం నుంచి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)లో ఈ శిక్షణ తరగతులు కొనసాగుతాయని ఆయన వెల్లడించారు. అభ్యర్థులు పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఆసక్తి ఉన్న వారు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంప్రదించాలని లేదా 9848444816, 9848308960 నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని కోరారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

వేల్పూర్/భీమ్‌గల్, ఏప్రిల్ 14: భీమ్‌గల్ పట్టణంలోని మెరీడియన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొంటారని పేర్కొన్నారు. భీమ్‌గల్ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

విద్యుత్ స్తంభంపై కేబుల్ టీవీ వైర్లకు మంటలు

- ఆర్పివేసిన అగ్నిమాపక శాఖ సిబ్బంది

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది

వినాయక్‌నగర్, ఏప్రిల్ 14 : జిల్లాకేంద్రంలోని తిలక్‌గార్డెన్ చౌరస్తా వద్ద ఓ విద్యుత్ స్తంభానికి మంటలు చెలరేగి కేబుల్‌టీవీ వైర్లు కాలిపోయాయి. స్తంభానికి పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. స్తంభానికి ఉన్న డిష్‌వైర్లతోపాటు పలు కంపెనీలకు చెందిన నెట్ వైర్ల రాపిడితో మంటలు చెలరేగినట్లు గుర్తించారు. సకాలంలో మంటలను అదుపుచేయడంతో ప్రమాదం తప్పిందని స్థానిక వ్యాపారులు ఊపిరి పీల్చుకున్నారు.

అగ్నిమాపకశాఖ వారోత్సవాలు ప్రారంభం

వినాయక్‌నగర్, ఏప్రిల్ 14 : రాష్ట్ర విపత్తుల స్పందన, అగ్నిమాపక సేవల శాఖ నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి మురళీమనోహర్ రెడ్డి.. సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఫైర్‌స్టేషన్ కార్యాలయ ఆవరణలో విధి నిర్వహణలో అమరులైన సిబ్బందికి నివాళులర్పించి, రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. అనంతరం జెండాను ఎగురవేశారు. అగ్నిమాపక శాఖ కేంద్రంలో ఎగ్జిబిషన్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ నెల 20వ తేదీ వరకు వారోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి భానుప్రతాప్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నర్సింగ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, REKULAPALLY CHINNA GANGADHAR S/o. Rekulapally Gangaram R/o.H.No.8-100/3, Dharpally, Nizamabad T.S., Change my new name as REKULAPALLY GANGADHAR S/o. Rekulapally Gangaram

NTZ-324773

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.

NT-311979_All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులకు బంగారు పతకాలు

కంఠేశ్వర్, ఏప్రిల్ 14 : తమిళనాడు రాష్ట్రంలోని అలకగపురం, సేలంలో ఉన్న సెయింట్ జాన్స్ మెట్రిక్ స్కూల్ క్రీడా మైదానంలో ఈనెల 13, 14వ తేదీల్లో నిర్వహించిన సీనియర్ ఇంటర్ జోన్ జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబర్చారు. మహిళల విభాగంలో గుగులోత్ మమత (సౌత్ జోన్ కెప్టెన్), లకావత్ రాణి, పురుషుల విభాగంలో గుండా వినయ్ సౌత్‌జోన్ జట్టు తరపున పాల్గొన్నారు. మహిళల జట్టు వెస్ట్‌జోన్ జట్టుపై 5-0 తేడాతో, పురుషుల జట్టు వెస్ట్‌జోన్ జట్టుపై 1-0 తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించి, బంగారు పతకాలు అందుకున్నట్లు సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, మర్కంటి గంగా మోహన్ ఆదివారం తెలిపారు. పథకాలు సాధించిన క్రీడాకారులను సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ ఎల్ఆర్ మార్య, సీఈవో ప్రవీణ్ అనౌకర్, జిల్లా సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల సొసైటీ కో-ఆర్డినేటర్ నీరజారెడ్డి, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నవీన్ కుమార్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు సుజాత, చిప్ప నవీన్, సొప్పరి వినోద్, నల్లూరి లత, పవన్, కోచ్‌లు నరేశ్, వేముల మౌనిక తదితరులు అభినందించారు.

బంగారు పతకాలతో జిల్లా క్రీడాకారులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

కంఠేశ్వర్, ఏప్రిల్ 14 : జిల్లాకేంద్రంలోని ఖోజాకాలనీకి చెందిన ఏసీ టెక్నీషియన్ షాహెద్ మిర్జా అనే యువకుడు రంజాన్ పండుగ రోజున వినాయక్‌నగర్‌లోని ఓ బిల్డింగ్‌లో పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణించాడు. ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ చేతుల మీదుగా భవన యజమాని రూ. 2 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. ప్రభుత్వం తరపున కూడా బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు.

ఆలయ శిఖరం నిర్మాణానికి విరాళం

బోధన్ రూరల్, ఏప్రిల్ 14: సాలూరా మండల కేంద్రంలో ఒంటే హనుమాన్ మందిరం శిఖర ఏర్పాటు కోసం గ్రామానికి చెందిన బాల గణేశ్ మండలి సభ్యులు రూ.6 వేల విరాళాన్ని ఆదివారం హనుమాన్ మాలధారులకు అందజేశారు. గంగాధర్, విఠల్, ఆకాశ్, తరుణ్, బన్సీ, వినయ్ సభ్యులు ఉన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక

బాల్కొండ, ఏప్రిల్ 14: విశ్వబ్రాహ్మణ సంఘం మండల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుంకం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా మండలోజు రాంకిషన్, జనరల్ సెక్రటరీగా ఆకోటి సుధాకర్, వైస్ జనరల్ సెక్రటరీగా మారుతి, కోశాధికారిగా మండలోజు హన్మాండ్లు, సలహాదారులుగా కోటగిరి అంజయ్య, సుంకం దామోధర్, శ్రీపాద తుకారాం, ఆకోజి సుభాష్, కోటగిరి రమేశ్, వీడీసీ మెంబర్ కత్రాజీ పాపయ్య, కోటగిరి అంజయ్యను ఎన్నుకున్నారు.